# గిరిజన జాతికి మరో సేవాలాల్ సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 21: గిరిజన జాతికి మరో సేవాలాల్ సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మేగ్యాతండా, భోజ్యాతండా, ధన్‌సింగ్‌తండా, శీతలతండా, నేతాపురం, గట్టుమీదితండా, శాంతినగర్, జువ్విచెట్టు తండా, డొక్కలబావితండా, కిచ్చాతండా, గరకనట్‌తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా తండాల్లో గిరిజనులు డప్పు వాయిద్యాలతో జై కేసీఆర్, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. 36 ఏండ్లు నియోజకవర్గాన్ని పాలించిన జానారెడ్డి అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉండే వ్యక్తి గిరిజనుల కష్టాలు, రైతుల బాధలను ఏనాడూ పట్టించుక్ను దాఖలాలు లేవని అన్నారు. 500 జనాభా కలిగిన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రైతులకు 24గంటల కరెంట్ అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. మండలంలో వందల మందికి పోడు భూముల పట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రతిపక్షాలు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు వారిని నిలదీయాలని సూచించారు. ఆరు గ్యారెంటీలు అని మాయమాటలు చెబుతున్నారని, నమ్మవద్దని హెచ్చరించారు.


తిరుమలగిరి(సాగర్)లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్

## ఓర్వలేకనే బురద జల్లే ప్రయత్నం

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఎద్దేవా చేశారు. జానారెడ్డి 36 ఏండ్ల పాలనలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రజల సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ను అధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


గట్టుమీదితండాలో ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం

## గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు

గిరిజనులకు అన్నిరంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తూ పది శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. గిరిజనులంతా సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉండాలని అన్నారు. గిరిజనులు కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యాభాష్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, సర్పం చ్‌లు సాజి భిచ్చానాయక్, ధనావత్ చంప్లి, చందులాల్, బాసిరెడ్డి కుమారివెంకట్‌రెడ్డి, జ్యోతిశంకర్, కోటమ్మ, కైకబిచ్చానాయక్, జటావత్ దేవుడు నాయక్, ఎంపీటీసీలు భార్గవిశ్రీనివాస్‌రెడ్డి, రమావత్ స్వాతిభగ్గు, పెద్దిరాజు, రమణరాజు పాల్గొన్నారు.


## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Bagath Kumar Nomula, Plot No.33&34, New Sai Brundhavan Colony, Ibrahimpet, Haliya, Nalgonda Dist.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **87-NAGARJUNA SAGAR ASSEMBLY CONSTITUENCY**

**1. Bagath Kumar Nomula** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 181/2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |
| 2. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | C.C. No. 183 of 2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physicaldistance during by election-2021 campaign |
| 3. | JFCM Court, Nidmanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 74 of 2022 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & dates of orders | Description of office (s) and Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd/- **BAGATH KUMAR NOMULA**
87-Nagarjuna Sagar


## సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

త్రిపురారం, నవంబర్ 21: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు పడిశెల శేఖర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. పార్టీలో చేరిన వారు పడిశెల ప్రసాద్, గాదెపాక శ్రీనివాస్, మేదరి కొండలు, అవిరెండ్ల మనోజ్, శ్రీనివాస్, బుడిగి సైదులు, ఎర్రస్వాములు, పెదపంగ వెంకన్న, మహేష్, ప్రవీణ్, శ్రీకాంత్, నాగయ్య, ప్రశాంత్, సహదేవులు, అజ య్, దినేష్, నరేష్, ప్రభాస్, మహేందర్, రాజేష్, కాశయ్య, నాగరాజు, విజయ్, గ ణేష్, ఆనంద్, నాగయ్య, శ్రీను, దుర్గయ్య, భిక్షం, రవితేజ ఉన్నారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, తిరుమలగిరి ఎంపీపీ భగవాన్‌నాయక్, త్రిపురారం గ్రా మ అధ్యక్షుడు జం గిలి శ్రీనివాస్, కలకొండ వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

హాలియా: దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గుర్రంపోడు మండలం పాల్వాయి, మైలపురం గ్రామానికి చెందిన ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తల్లోజు సాల్వాచారి, గుర్రంపోడు మాజీ అధ్యక్షుడు అందుగుల ఏడుకొండలు మంగళవారం హాలియాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, ఎంపీపీలు మంచుకంటి వెంకటేశ్వర్లు, అంగోతు భగవాన్‌నాయక్, రామగిరి చంద్రశేఖర్, బాబురావునాయక్, అల్లి పెద్దిరాజు, రమణరాజు తదితరులున్నారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

- ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని

నిడమనూరు/ త్రిపురారం, నవంబర్ 21: కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో దళితవాడలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే భగత్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.త్రిపురారం మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి నోము ల భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఎంపీటీసీ పెదమాం యాదయ్య, నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జానయ్య, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్ష, కార్యదర్శులు మాద ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ, మహిళ నాయకులు నోముల కవిత, చింతల నాగమణి, పీఏసీఎస్ డైరెక్టర్ అలివేలు, పడిశెల చంద్రకళ, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మర్ల వీణా, జంగిలి శ్రీనివాస్, బైరం కృష్ణ, దస్తగిరి, అల్వాల కళావతి, నాయకులు సామ కోటయ్య, పైస సుధాకర్‌రెడ్డి, రావుల గోవింద్, కొయ్యల ఆర్య, బొక్కల్ వెంకన్న, చింతపల్లి వెంకన్న గౌడ్, రావుల వెంకన్న, రెమడాల వంశీ, పాల్వాయి మల్లయ్య, పెద మంమైసమ్మ, నరేష్, నాగయ్య ఉన్నారు.



తుమ్మడంలో వృద్ధులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని